


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం 9 జూన్ 2025






సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శాంతలక్ష్మీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల రెవిన్యూ కార్యాలయంలో నూతన డిప్యూటీ తహసీల్దారు(డి టి)గా అనగాని శాంతలక్ష్మి ఆదివారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జాయినింగ్ రిపోర్టును తహసీల్దారు ఎం శ్రీనివాసరావుకు ఆమె అందించారు.సాధారణ రెవెన్యూ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా చెరుకుపల్లి మండల రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు గా విధులు నిర్వహించుచున్న అనగాని శాంతలక్ష్మి భట్టిప్రోలు మండల డిప్యూటీ తహశీల్దారు గా బదిలీ అయ్యారు. ఆదివారం అయినప్పటికీ శుభ ముహూర్తం గడియల లో ఆమె బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది ఆమెకు సాదర స్వాగతం పలికారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- తూనుగుంట్ల సాయిబాబా**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమాజంలోని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడు కుటుంబంలో ఆనందాలు వెల్లివిరుస్తాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. భట్టిప్రోలు పంచాయతీ ఏరియాలోని అద్దేపల్లి లో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొలిశెట్టి జయ బాబు ఆర్థిక సహకారంతో మహిళలకు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంను సాయిబాబా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమం లో భాగముగా ఆదివారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణను రెండవ గ్రూపుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దాదాపు 15మంది మహిళలకు మూడు నెలలు పాటు కుట్టు లో శిక్షణ ఇస్తారన్నారు.ఈ కేంద్రం మహిళల ఆర్థిక లబ్ది కొరకు ఉపయోగపడుతుంద న్నారు.ఈ కార్యక్రమం లో బి యఫ్ ఏ ఈ.సీ.మెంబర్స్ బొలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి.శివరామప్రసాద్, మద్దుల.చంద్రకిషోర్, ట్రైనర్.బొడ్డు.నాగమణి మరియు మహిళలు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు పల్లెకోన రైల్వే గేటుకు తాళం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గుంటూరు-రేపల్లె రైల్వే మార్గంలో నున్న భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామం లోని రైల్వే గేటు ను రెండు రోజుల పాటు మూసి వేయనున్నట్లు న్యూ గుంటూరు సెక్షన్ ఇన్ చార్జ్ పిడబ్ల్యూఐ సుబ్బారెడ్డి ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే గేటు ప్రాంతంలో రైల్వే లైన్ మార్గానికి మరమ్మత్తులు చేపట్టే నేపథ్యంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేటును మూసి ఉంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాహన చోదకులు, పాదచారులు,ద్విచక్ర వాహన చోదకులు ఈ అసౌకర్యాన్ని గమనించి రైల్వే శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరవ రోడ్డులోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో సంజీవ్వరాయనిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు గంగనపల్లె శ్రీనివాసులు (నంది శ్రీను) కుమార్తె చి.ల.సౌ కృష్ణ ప్రియాంక, చి.కిషోర్ కుమార్‌లకు జరిగిన నిశ్చితార్థ కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో కరాటే విజేతలకు బెల్ట్ టెస్ట్ పోటీలు



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో పాఠశాల మన ఊరి వికాసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తైక్వాండో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఆల్ ఇండియా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు, 8వ డిగ్రీ బ్లాక్ బెల్ట్ ఉన్నం మారుతి ప్రసాదు, చీఫ్ ఎక్సామినర్‌గా హాజరై విజేతలైన 7మందికి బ్లూ, 13 మందికి గ్రీన్, 18 మందికి యెల్లో బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యుడు డా.కంకణాల కృష్ణ మోహన్ మాట్లాడుతూ తైక్వాండో కరాటే విద్య నేర్చుకోవడం వలన విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసంతో పాటు శారీరిక, మానసిక ఆరోగ్యం మెరుగుపడు తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు ఆపద సమయంలో ఆత్మ రక్షణగా ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ విద్యను దుర్వినియోగం చేయరాదని విద్యార్థులకు సూచించారు. మారుమూల గ్రామాల యువతకు గత పది సంవత్సారల నుండి ఉచితంగా తైక్వాండో శిక్షణ ఇస్తూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతాకాలు సాధించి పెట్టిన మారుతి ప్రసాదు, వారి శిష్యులకు అభినందనలు తెలియజేశారు. కీ.శే.ధర్మవరపు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రసాదు (ఎన్.ఆర్.ఐ), అజయ్ బాబు ఆర్థిక సహాయంతో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. మారుతి ప్రసాదు, డా.కృష్ణ మోహన్‌ల నిస్వార్థ సేవలకు కృతజ్ఞతగా నిర్వాహకులు వారిని శాలువాతో సన్మానించారు. తదనంతరం విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరపు అజయ్, మన ఊరి ఆరోగ్య వికాసం అధ్యక్ష, కార్యదర్శులు కట్టా రవికుమార్, వీరమోసు మస్తానరావు, ఆరోగ్య విస్తరణాధికారి జి.నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవ స్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద యం స్వామివారి అభిషేక విగ్రహా నికి పంచామృత అభిషేక పూజలు నిర్వహి ంచి అనంతరం స్వామివారి మూలవి రాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆది నారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనం తరం దేవ స్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూ జా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యం లో స్వామివారికి మహానైవేద్యం సమ ర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవ స్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. వేసవి సెలవులు పెండ్లిముహూర్తాల సందర్భంగా దేవ స్థానంనకు భక్తులు తండోపతండాలుగా తరలి రాగా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు వసతులు కల్పిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరి రాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆది నారాయణ, నన్నసాని రమేష్, పలువురు నాయకులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నేత బడే నాయబ్ రసూల్‌కు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామా నికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, కోవిలంపాడు పంచా యతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రాపూర్, మహారాష్ట్ర)ను పలువురు పంచాయతీకి చెందిన ఆత్మీయులు అభిమా ను లు కలిసి అభి నందనలు తెలిపారు. సమాజ సేవలు, గ్రామాభివృద్ధి,ఆప్తులకు చేయూత లక్ష్యంగా పంచాయతీ ప్రజల అభిమానాన్ని పొం దుతున్న బడేనాయబ్ రసూల్ శనివారం జరిగిన బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ముస్లిం కుటుంబాలకు కురుబాని పంపిణీ చేయ డం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పంచాయతీ పరిధిలోని ఆత్మీయులకు అభిమానులకు సన్నిహితులకు బడేనాయబ్ రసూల్ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పంచా యతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకే శవరెడ్డి, తవ్వా తిరపతయ్య, డి.మోహనరెడ్డి, నాయుడు వెంకటనారాయణ, గోను వెంకటే శ్వర్లు, యస్.ఆర్.నాగూర్, డి.నరసింహులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## 'సూర్య' కథనానికి స్పందన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆదివారం నేటి దినపత్రిక సూర్య పత్రికలో మండల కేంద్రం వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర సాగర్ పైపు పగిలితే వృధాగా పోతున్న శీర్షికను సూర్య దినపత్రికలో ప్రచురించడంతో అధికారులు స్పందించి హుటాహుటిన లీకు ఉన్న గుంతలో మోటారు బిగించి నీటిని వెల్లగొట్టి మరమ్మత్తులు చేపట్టారు. మరమ్మత్తులు చేయటం వల్ల అక్కడ ఉన్న ఎస్సీ కాలనీ వాసులు హైస్కూల్ వారు సాగర్ నీరును ఇవాళ వారికి సప్లై అయినందున ఆ కాలనీ వారు హైస్కూల్ సిబ్బంది సూర్యా పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## పురపాలక కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యోగాంధ్ర మాసోత్స వాల్లో భాగంగా ఆదివారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘం మేనేజర్ పి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ కొరకు ప్రత్యే కంగా యోగ సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా మేనే జర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బం ది, సచివాలయ సిబ్బంది, పురపాలక ప్రజలు పాల్గొన్నారు.



## దేశ సమగ్రతను ఐక్యంగా కాపాడుకోవాలి: సిపిఎం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: దేశసమగ్ర తను ఐక్యంగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య తెలి పారు. ఆదివారం వెలిగండ్ల ప్రజాసంఘాల కార్యాలయంలో తగరం దేవరాజు అధ్యక్షతన వెలిగండ్ల, రామలింగాపురంశాఖ సమావేశం జరిగినది. ఫహాల్గంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను అదుపులోకి తీసుకోవడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం వల్లే దేశంలో మత విద్వేషాలకు సృష్టించబడుతున్నాయని, మత ఇద్వే సాలకు తావు లేకుండా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని దేశ సమగ్రతకు పాటుపడాలని కోరారు. వెలిగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేటికీ కరువు సహాయ సహకారాలు అందలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు చేసిన పథకాలు ప్రజలకు నేటికీ అమలు కాలేదని, మండలంలో వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి పలు అం శాలను పరిశీలించటం జరిగినది. వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు చేపట్టాలని, గణేష్ని పల్లి సెంటర్ నుంచి ఎస్సీ కాలనీ మధ్య, సూధనగుంట్ల ఎస్సీ కాలనీమెయిన్ రోడ్డుల కు సిమెంట్ రోడ్డు, బల్లవరము ,నర్సమాంబపురం, పద్మా పురం, బొంతగుంట్లపల్లి, బాల వెంగన పల్లిత దితర చోట్ల తారు రోడ్డు చిప్స్‌తో రాకపోకలతో దుమ్ము దూలితో ఉండిపో యాయని, గన్నవరం బ్రిడ్జితోపాటు ఆర్జీపురంటు గుమ్మలకర్ర సెంటర్ వరకు, క్రొత్త నరసింహపురం టు నాగిరెడ్డిపల్లె మెయిన్ గ్రామం వరకు, తారు రోడ్డులు వెంటనే చేపట్టాలని పైన సూచించిన పలు పనులను వెం టనే చేపట్టి ప్రజలకు భరోసా ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పి.చక్రి రావు, ఎం.దేవమ్మ, కే.భాగ్యం తదితరులు పాల్గొన్నారు.





# మహిళల సమున్నత అభివృద్ధే టిడిపి లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్ న్యూస్: మహిళల సమున్నత అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద పొదిలి కొనకనమిట్ల మండలాల వెలుగు సిబ్బంది, వివో ఏలు, తెలుగుదేశం నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పొదిలి కొనకనమెట్ల మండ లాల్లో దాదాపు 2800 గ్రూపులు ఉన్నాయని దీని ద్వారా దాదాపు 50 కోట్ల రూపాయలు గ్రూపులకు ఇచ్చారని వెలుగు సిబ్బంది, వివోఏలు, తెలుగుదేశం నాయకులు సమిష్టిగా కృషిచేసి గ్రూపులను అభివృద్ధి చేయాలని కోరారు. కొనకనమిట్ల మండ లంలో 3000ఎకరాలతో రూ.1500కోట్లతో రిల యన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ప్రతి సంవత్సరం రైతులకు ఎకరాకు రూ.30వేలు, అసైన్మెంట్ భూములకు రూ.15వేలు లబ్ధి చేకూరుతుందని దీంతో నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందన్నారు. ఇటువంటి ఇండస్ట్రీని పొదిలి మండలంలో కూడా ఏర్పాటు చేస్తామని తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య కూడా తీరు తుందని అధికారులు ఆ పనిలో నిమగ్నం అయ్యారని చెప్పారు. జగన్ దుష్టపాలన నుండి రాష్ట్రానికి విముక్తి లభించి సంవత్సరం అయిన సందర్భంగా వివో ఏలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం, వెలుగు సిబ్బంది, వివోఏలు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడిపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ స్వర్ణగీత,శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది షేక్ షబ్బీర్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ పుట్ట ఏడుకొండలు, పంచాయతీ జిలాని, షేక్ మౌలాలి, మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షాహినాజ్ బేగం, షేక్ మెహరున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఇంట శుభకార్యంలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి,మేజర్న్యూస్: జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. ఒంగోలులోని ఎస్.జి.వి.ఎస్ కన్వెన్షన్ నందు జరుగుతున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కుమారుడు సుశాంత్ చౌదరి, కుమార్తె అమోదిత చౌదరి లా నూతన వస్త్ర బహు కరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను డాక్టర్ లక్ష్మి సాగర్ దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ధర్మాన్ని కాపాడండి అది మనల్ని కాపాడుతుంది



ముండ్లమూరు మేజర్న్యూస్: అన్యమత ప్రచారాలకు లోన వద్దని హిందూ ధర్మాన్ని కాపాడితే మనల్ని కాపాడు తుందని హిందూధర్మ పరిరక్షణ సభ్యులు ఎన్నింటి గోపికృష్ణ అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో ఆదివారం సనాతన ధర్మం గురించి గ్రామస్తులకు తెలియ జేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ కన్నతల్లి లాంటి హిందూ మతం గురించి గ్రామస్తులకు తెలియజేశారు. స్థానిక పోలేరమ్మ తల్లి దేవాలయం వద్ద హైందవ శక్తి సమాజ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. హిందూ సాంప్రదాయ విశిష్టత ప్రాముఖ్యత గురించి గోపికృష్ణ గ్రామస్తులకు తెలియజేశారు. కార్యక్రమానికి ముందుగా గ్రామ పురవీధుల్లో జైశ్రీరామ్ అంటూ యువత నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ హైందవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశం..కమిషనర్ పరిష్కారం

పొదిలి, మేజర్న్యూస్: విశ్వనాథపురం కాలనీవాసులు త్రాగు నీటి సమస్యపై మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డిని సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అందుకు తక్షణమే స్పందించిన కమిషనర్ విశ్వనాథపురం 2వ లైన్ లో పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు.అలాగే టైలర్స్ కాలనీ,రాజుపాలెం కాలనీ లలో పైప్ లైన్ లు ఏర్పాటు చేసి ప్రజల నీటి కష్టాలు తీర్చారు.అలాగే ఆర్టీసీ డిపో ప్రక్కన రోడ్డు ను ఆక్రమించి వేసిన బంక్ ను తొలగించారు. మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా ఉన్న పంచర్ షాపు యజమాని రోడ్డుకు అడ్డుగా వేసిన పాత టైర్లను తొలగించారు. ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న దుకాణం దారులకు షాపు ముందువున్న షెడ్లు,అక్రమ కట్టడాలు, సన్ సైడ్స్, బంకులు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆక్రములను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నెల రోజులనుండి చేస్తున్న ప్పటికీ అక్రమ కట్టడాలు, ఎంక్రోచ్మెంట్స్ ఉంచడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇలాగే ప్రవర్తిస్తే తదుపరి చర్యలకు వెనుకాడమని చెప్పారు. రోడ్లను ఆక్రమించడం వలన అను నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించు కోవాలన్నారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించి పురపాలక సంఘం వారికి సహకరించాలని కోరారు.




## చీమకుర్తి వాకర్స్ క్లబ్ సభ్యులకు టిషర్టుల ప్రధానం



చీమకుర్తి, మేజర్న్యూస్:జిజేసిజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులకు వాకింగ్ టీ షర్టులు ప్రధానం చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో టి షర్టుల దాతలు ఎస్కే ఖాదర్ వలీ, ధనేకుల రమణయ్య, ఎస్ అంజిరెడ్డి, ఎస్ కె షరీఫ్, ఎస్ కే బుడే సాహెబ్ (ఐఎంజిసి) సమకూర్చిన టి షర్టులను సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులందరూ ఒకే విధమైన యూనిఫామ్ ధరించటం వలన అసోసియేషన్ సభ్యులలో ఐక్యత, సమానత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ధనేకుల రమణయ్య, ఎస్ అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ వలీ, గుమ్మడిదల శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎస్కే బుడే సాహెబ్, జి చంద్రమౌళి, ఎస్.కె షరీఫ్, కోశాధికారి గోగినేని గంగాధర్, గౌరవ అధ్యక్షులు ఎస్కే సుభాని, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన



ముండ్లమూరు, మేజర్న్యూస్: మండలంలోని వేముల, కమ్మవారిపాలెం గ్రామాలలో జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ (ప్రీ ఖరీఫ్) కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం కేవీకే డే నోడల్ ఆఫీసర్ కె. సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు కె. సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు అనువైన కంది పంటలోని రకాలు ఎల్.ఆర్.జి-52, బి.యం.ఎస్.ఆర్ 736కు సోకే ఎండు తెగులు, బూజు తెగులు నివారణ,వాటి సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాలు అయినా పిఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన మొదలైన పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉష బాపట్ల శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్షలు వాటి యాజమాన్యం, వరి పంటలో రకాలు, సస్యరక్షణ పద్ధతులు తెగుళ్లను తట్టుకునే రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల ఏ ఈఓ కీర్తి మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ ఇచ్చే పథకాలు మరియు సబ్సిడీలు, ఈ క్రాప్ బుకింగ్, సిసిఆర్సి కార్డ్స్ గురించి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటియం రామిరెడ్డి, హెచ్ఈవో ఈ.స్వర్ణలత, వేముల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వివి నిర్మల, ఏపీ ఎన్ఎఫ్ జె.ప్రభాకర్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సాక్షి రిపోర్టర్లను అరెస్టు చేయాలి

### పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు



పొదిలి, మేజర్న్యూస్: ఇటీవల సాక్షి ఛానల్లో అమరావతి మహిళా రైతులను కించపరిచే విధంగా రాజధాని మహిళలను వేశ్యలని మాట్లాడిన సాక్షి రిపోర్టర్లు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులు వెంటనే శిక్షించాలని మార్కాపురం నియోజకవర్గ తెలుగు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ ఆంధ్ర రాజధాని అయిన అమరావతికి తమ సొంత భూమి ఇచ్చి ఆస్తులు కోల్పోయిన మహిళలను ఆ విధంగా మాట్లాడటం అత్యంత సిగ్గుచేటన్నారు.మొదట తెలుగు మహిళలు హౌసింగ్ బోర్డు నుండి ర్యాలీ గా పోలీస్ స్టేషన్కు వెళ్లి వెంటనే రిపోర్టర్ లను అరెస్ట్ చేయాలనీ ఫిర్యాదు చేశారు.



## జల జీవన్ మిషన్ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధి కత్తివారిపాలెం హౌసింగ్ కాలనీ లో రూ.76.41 లక్షల అంచనా విలువ జలజీవన్ మిషన్ ద్వారా పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మెన్ సలగల రాజశేఖర్ బాబు, ఎం.ఆర్.ఓ. డి.వెంకటేశ్వరావు, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఆఫ్జల్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం, శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా కమణీయంగా రమణీయంగా నేత్రపర్వంగా నిర్వహించారు, దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సాయంత్రం శ్రీవారి తిరువీధి ఉత్సవం శోభాయమానంగా నిర్వహించారు. టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ వాసవీ భజన మండలి కళాకారులు కోలాట ప్రదర్శనతో భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానంఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు, శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ నెల 4వ తేదీన అంకురార్పణతో త్రయాహ్నిక దీక్షతో ప్రారంభమైన శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఆదివారం రాత్రితో వైభవంగా ముగిశాయి.

## పాలేటిపాడు పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠలో ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి కొండెపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఆది మూలపు సురేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈయనతోపాటు మండల వైసీపీ కన్వీనర్ పిన్నిక శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్, కే.శేషారెడ్డి, డి.శ్రీనివాసులు, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు పాల్గొన్నారు.







# గుడారంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నర్రావారివిలవేల్పు గుడారం కమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిజాంపట్నం పంచాయతీ కోసూరివారిపాలెంలో నెలకొన్న గుడారఅంకమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగానికి దారి పొడవునా గ్రామ ప్రజలు, మహిళలు పూల వర్షం కురిపించి ఆహ్వానించారు. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా గుడారం కమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మంత్రి అనగాని చేతుల మీదగా జరుపుకున్నారు. జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆ గుడి నిర్మాణానికి చేసిన శ్రమ ఫలించింది. నిజాంపట్నం గ్రామం నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు ఆదిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్రా వారి కార్యక్రమం అటే ఇంత వైభవముగా జరుగుతా యా అంటూ భక్తులు, ప్రజలు, ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమం చేయటం జడ్పిటిసి నర్రా సుబ్బయ్యకే దక్కింది. ఒక ప్రక్క హోమం కార్యక్రమాలు వేద పండితులచే నిర్వహించారు. నర్రా సుబ్బయ్య కుటుంబ సభ్యులు, నర్రావారి కుటుంబీకులు కార్యక్ర మంలో పాల్గొని జయప్రదం చేశారు. 10 వేల మంది పైగా కార్యక్రమంలో పాల్గొని తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధర్ రావు, తాత ఏడుకొండలు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, కేసన రామకృష్ణ, ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, బోటు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, పంచాయితీ సిబ్బ ంది, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొని భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. కొనికి వెంకట్రావు, బీసీ నాయకులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భైరవేశ్వరస్వామి నిత్య అన్నదాన సత్రం ప్రారంభం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో దాతల సహకారంతో నిర్మించిన భైరవేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రం నూతన భవనాన్ని ఆదివారం ఉదయం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచులు ముప్పాళ్ల శ్యామల దంపతులు సత్రం నిర్వాహకులు, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ యం.వి.నరసరాజు పలువురు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భైరవకోనలో భక్తులకు పర్యాటకులకు మరిన్ని వసతులు కల్పించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి భైరవకోనను అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా భక్తులకు పర్యాటకులకు భైరవేశ్వరస్వామి నిత్యాన్నదాన కమిటీ తరపున భోజన వసతులు కల్పించడం అభినందనీయమని భోజనం రుచికరంగా నాణ్యతగా ఉండేలా చూడాలని భక్తులు పర్యాటకులు తృప్తికరంగా భోజనం చేసేలా కమిటీ నిర్వాహకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని రానున్న రోజుల్లో భైరవకోనకు మరింత అభివృద్ధి చేయడానికి అధిక నిధులు మంజూరుకు కృషిచేస్తానని భక్తులకు అన్నివసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్లు గుంటిమడుగు వెంకటరామరాజు, యం.వి.నరసరాజు, సర్పంచులు ముప్పాళ్ల శ్యామల, కొండూరు కొండయ్య, భైరవకోన దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు, నాయకులు నారాయణరాజు, యం.వెంకటరాజు (గ్రామ టిడిపి అధ్యక్షుడు), స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.





## ఉల్లేరమ్మ తిరునాళ్లలో ఎంపీ, ఎమ్మెల్యేలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ సొంత గ్రామం కావడంతో ఈ తిరునాళ్లకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కొండేపి మాజీ ఎమ్మెల్యే పోతుల



రామారావు, రాష్ట్ర మానిటరింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. తొలుత ఉల్లేరమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్నారు. బెల్లం నిర్మల సత్యనారాయణ నివాసంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, రాష్ట్ర మానిటరింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ఘనంగా సత్కరించారు.

## దివ్యాంగుల కోసం సేవా హస్తం

పామూరు, మేజర్‌న్యూస్: సేవే నిజమైన పుట్టిన రోజు వేడు అని దద్దాల కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శం అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైసిపి పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి పేర్కొన్నారు.కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ కుమార్తె దద్దాల సాయి ప్రణవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ భాష, జొన్నలగడ్డ గోవిందయ్య, చప్పిడి వరలక్ష్మి,భారా షరీఫ్, షేక్ నాయబ్ రసూల్, పాలేటి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులు యోగాసనాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద వృద్ధులకు యోగా కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వృద్ధులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, మున్సిపల్ అధికారులు, వయోవృద్ధుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సరికొండ అప్పలరాజు, కోశాధికారి పబ్బిశెట్టి శ్రీనివాసరావు, ఇతర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఎస్పీ కుమారుడు, కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ వేడుక





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కుమారుడు, కుమార్తెల వస్త్ర బహుకరణ వేడుక ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. నగర పరిధిలోని దక్షిణ బైపాస్ వద్ద ఉన్న ఎస్‌జివిఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ప్రకాశం జిల్లావ్యాప్తంగా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు, హాజరైన చిన్నారు లను ఆశీర్వదించారు. వేడుకకు విచ్చేసిన వారిలో



జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్ల మెంటు సభ్యులు మాగుంట శ్రీనివా సులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఏపీ లైవ్ స్టాక్ చైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి, సంతనూతల పాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయ కుమార్, బాచిన చెంచు గరిటయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ విధేయునికి పట్టాభిషేకం

- నేడు పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా డా. కామేపల్లి సీతారామయ్య ప్రమాణస్వీకారం
- తండ్రి రాజకీయ వారసునిగా సీతారామయ్య
- అన్న ఎన్టీఆర్ కాలం నుండి టిడిపికి విధేయులుగా కామేపల్లి కుటుంబం
- అందరివాడిగా పేరొందిన సీతారామయ్యకు పార్టీలో అరుదైన గౌరవం
- నాడు రిమ్స్ అభివృద్ధి చైర్మన్‌గా.. నేడు పిడిసిసిబి చైర్మన్‌గా దక్కిన అవకాశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా నేడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఒంగోలులోని పిడిసిసిబి కార్యాలయంలో ఈ వేడుక జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖులు, ముఖ్య నేతలు హాజరుకానున్నారు. అందరివాడుగా పేరొందిన సీతారామయ్యకు టిడిపిలో అరుదైన గౌరవం దక్కింది. పార్టీకి విధేయునిగా ఉన్న సీతారామయ్యకు పిడిసిసి బ్యాంకు చైర్మన్ పదవిని కట్టపెట్టి గౌరవించింది. నేడు ప్రమాణస్వీకారం చేయబోతున్న సీతారామయ్యకు అన్నీ వర్గాల ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

### డా. సీతారామయ్య జీవిత విశేషాలు....

డాక్టర్ కామేపల్లి వెంకట రమణరావు, భారతీ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్దబ్బాయి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, చిన్నబ్బాయి డాక్టర్ చంద్రశేఖర్‌లు. నేడు పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్న సీతారామయ్య జీవిత విశేషాలను పరిశీలిస్తే...

07.01.1966లో సీతారామయ్య జన్మించారు. ఒంగోలులోనే చిన్నతనం విద్యాభ్యాసం కొనసాగింది. 10వ తరగతి వరకు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. శర్మ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. అక్కడ నుండి పై చదువులు కోసం బయటకు వెళ్లాల్సి వచ్చింది. బెంగుళూరులో ఎంఎస్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. చదువు అయిపోయిన తర్వాత 1995 సంవత్సరంలో డాక్టర్ రమాదేవిని వివాహం చేసుకున్నారు. వారికి ఓ కుమార్తె సాహి సేవిత ఉన్నారు. ప్రస్తుతం ఎంబిబిఎస్ చదువుతున్నారు.

### తండ్రి రాజకీయ వారసునిగా....

మొదటి నుండి కామేపల్లి కుటుంబం టిడిపి వెంటే నడిచింది. నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒంగోలులో పార్టీ కార్యక్రమాల్లో సీతారామయ్య తండ్రి కామేపల్లి వెంకట రమణారావు ఎంతో చురుకుగా ఉండేవారు. అది చూసి ఆనాడు ఎన్టీఆర్ 1989 సంవత్సరంలో ఒంగోలు అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా కామేపల్లి వెంకట రమణారావును ఎంపిక చేసి ఎన్నికల బరిలోకి దించారు. ఆ ఎన్నికల్లో ప్రత్యర్థి చేతుల్లో స్వల్ప మెజార్టీతో వెంకట రమణారావు ఓడిపోయారు. అప్పటి నుండి టిడిపి వెంటే కామేపల్లి కుటుంబం నడిచింది.

### టిడిపికి విధేయునిగా....

డాక్టర్ కామేపల్లి సీతారామయ్య వైద్య వృత్తిలో స్థిరపడిపోయినప్పటికీ తండ్రి అనంతరం తాను కూడా తెలుగు దేశం పార్టీకి విధేయునిగానే ఉంటూ వచ్చారు. ముఖ్యమైన ప్రతీ పార్టీ కార్యక్రమంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించారు. 2013 సంవత్సరంలో తెలుగు దండును స్థాపించి ఒంగోలు, సంతనూతలపాడు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు. సీతారామయ్య శ్రమను గుర్తించి పార్టీ అధిష్టానం 2014లో టిడిపి అధికారంలోకి రాగానే రిమ్స్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్యకు అవకాశం కల్పించారు.

### అందరవాడు సీతారామయ్య...

డాక్టర్ కామేపల్లి సీతారామయ్య అందరివానిగా పేరొందారు. పార్టీ గెలిచినా, ఓడినా తెలుగు దేశం పార్టీని మాత్రం కామేపల్లి కుటుంబం వదలలేదు. వైద్య వృత్తిలోనూ ప్రజా వైద్యునిగా పేరొందిన సీతారామయ్య 2025 ఎన్నికల్లో టిడిపికి వెన్నుదన్నుగా ఉన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గెలుపులో తనవంతు కీలక పాత్ర పోషించారు. కొత్తపట్నం మండల బాధ్యతలు చేపట్టి అక్కడ పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో ఆ ప్రాంతంలో తిరుగులేని మెజార్టీ వచ్చేలా కృషి చేశారు.

### నేడు పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా డా. కామేపల్లి సీతారామయ్య ప్రమాణస్వీకారం

పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బ్యాంకు కార్యాలయంలో జరిగే ఈ ప్రమాణ స్వీకారానికి పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి బ్యాంకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయబోతున్న కామేపల్లి సీతారామయ్యకు అన్నీ వర్గాల ప్రజల నుండి ముందస్తు అభినందనలు వెల్లువెత్తున్నాయి.



## నిశ్చితార్థానికి హాజరైన ఏఎంసీ ఛైర్మన్

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగుడూరు గ్రామ టీడీపీ నాయకుడు కోటపాటి నరసింహారావు కుమారుడు లోకేష్ నిశ్చితార్థం ఆదివారం పీసీపల్లి గ్రామంలో కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జీవన ప్రయాణం ప్రారంభించనున్న యువ దంపతులు ఆనందంగా సంతోషంగా జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో దారపనేని సుబ్బారావు, కోటపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకాలమ్మ తిరునాళ్ల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ల పల్లి గ్రామంలో వెలసిన కొర్రు పాటి అంకాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. తెల్లవారుజామున కొర్ల బండి ఊరేగింపు నిర్వహించారు. కుంకుమ బండ్లు ప్రదక్షణతో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు సోమవారం ఉదయం ఐదు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పొంగళ్ల కార్యక్రమం నిర్వహిస్తారు సాయంత్రం నాలుగు గంటలకు పూసకూర బండ్లు, కుంకుమ బండ్లు, మేళతళాలూ, మంగళ వాయిద్యాలు, తప్పెట్లతో గ్రామంలోని పురవీధుల నుండి ఊరేగింపుగా వెళ్ళటం జరుగుతుంది అంకాలమ్మ తల్లిని దర్శించుటకు విజయవాడ, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేకంగా వస్తారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెంకయ్య ఆశ్రమంలో వహీద్ అన్నదానం




మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో జనసేన పార్టీ మార్టూరు టౌన్ అధ్యక్షులుగా నియమితులైన వహీద్ వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మందపాటి కిషోర్ (మార్టూరు మండలం అధ్యక్షులు), ఎస్కె వహీద్ (మార్టూరు టౌన్ అధ్యక్షులు), వేముల శ్రీనివాసరావు (జిల్లా సంయుక్త కార్యదర్శి), కందుల ప్రేమ్ కుమార్ (మార్టూరు మండలం ఉపాధ్యక్షులు), కొండపల్లి కాశిలింగం (మార్టూరు మండలం ఉపాధ్యక్షులు), పల్లెపాటి ప్రసాద్ (మార్టూరు మండలం కార్యదర్శి), ఎస్కె మహమ్మద్ రఫీ (మార్టూరు మండల కార్యదర్శి), పానుగంటి హనుమంతరావు (మార్టూరు మండల కార్యదర్శి), బొబ్బేపల్లి నటరాజ్ (మార్టూరు మండల ప్రధాన కార్యదర్శి), పసుపులేటి నాగరాజు (నాగరాజు పల్లి గ్రామ అధ్యక్షులు), సకల ఆంజనే యులు జనసేన నాయకులు, ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు.

## వివిఆర్ కృష్ణంరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: సరోజినీ జీవన్



బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన మహిళలను కించపరిచే విధంగా వేశ్యలు అనడం అవమానకరం, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు బాపట్ల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జీవన్. రాజధాని మహిళలను కించపరిచే విధంగా ప్రముఖ మీడియా ఛానల్ లైవ్ డిబేట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిఆర్ కృష్ణంరాజు వారు వ్యాఖ్యలు వెనక్కు తీసుకొని రాజధాని మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని. మహిళలను అవమానించడం ఇది మీకు సరైన పద్ధతేనా ?. గతంలోనూ అసెంబ్లీ సాక్షిగా వైసిపి మాజీమంత్రుల,మీ నాయకులు మాట్లాడిన చరిత్ర అందరికీ తెలుసు, కుక్క తోక వంకర అన్నట్టు మీ చానల్లో,రాజధాని మహిళలను అవమానించడం సరైన పద్ధతి మాత్రం కాదు. తప్పును తప్పుగా ఖండించకుండా నవ్వుతూ మహిళలను అవమానించారు, మహిళా శక్తితో పెట్టుకున్నారు తగిన గుణపాఠం తప్పక చెబుతాం, ఛానల్ డిబేట్లో ఒక వ్యక్తి అలా మాట్లాడుతూ ఉంటే ఖండించకపోవడం సరైన పద్ధతి కాదు అని పల్లం సరోజినీ తెలిపారు.

## పర్యాటకుడిని కాపాడిన పోలీసులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్రతీరంలో అలల తాకిడికి ప్రమాదవశాత్తు మునిగిపోతున్న వ్యక్తిని గజేతగాళ్ల సాయంతో ఒడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామానికి చెందిన చేబ్రోలు కిషోర్ తండ్రి భూషయ్య (37) ఆదివారం ఉదయం సూర్యలంక సముద్రతీరంలో మునుగుతుండగ ప్రమాదవశాత్తు అకస్మార్తుగా వచ్చిన సుడిలో చిక్కుకొని సముద్రంలో మునిగిపోతుండడంతో అక్కడే విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా హుటాహుటిన సముద్రంలోకి దూకి చేబ్రోలు కిషోర్ ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చి, ప్రథమ చికిత్స అందించారు. మేరైన్ ఎస్సై శ్రీనివాసరావు, రూరల్ హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, నాగరాజు, నరసింహ, గజఈత గాళ్ళను యాత్రికులు అభినందించారు.

## రౌడీ షీట్ హెూల్డర్స్‌కు కౌన్సిలింగ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ చర్యలలో భాగంగా, పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన, చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## సిఐటియు జిల్లా విస్తృత సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: సిఐటియు బాపట్ల జిల్లా విస్తృత సమావేశం ఈనెల 10 న మంగళవారం బాపట్లలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఉదయం ప్రారంభం అవుతుందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మనిలాల్ ,సిహెచ్ మజుందార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి హాజరవుతారు. ఈ సమావేశంలో జులై 9వ తేదీన జరగబోతున్న దేశ వ్యాప్త సమ్మె, రాష్ట్ర ప్రభుత్వం 8గంటల నుండి 10 గంటలకు పని గంటలుపెంపుపై చర్చ, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి, డిసెంబర్లో జరగబోతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలపై చర్చ జరుగుతుందని తెలిపారు .

# పామూరు తహసీల్దార్‌గా వాసుదేవరావు



పామూరు, మేజర్‌న్యూస్: పరిపాలన అంటే ఆచరణ, రెవిన్యూ అంటే న్యాయం, బాధ్యత అంటే సేవే ఈ మూడు మాటలకు సమానార్థకంగా నిలిచిన అధికారి రామచంద్రుని వాసుదేవరావు మళ్లీ పామూరుకు తహసిల్దార్‌గా వచ్చారు. నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. సేవాస్ఫూర్తి, న్యాయపరమైన ధైర్యం, ప్రజలతో మమేకత కలిగిన నాయకత్వం ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి చిరునామాలు. గతంలో పామూరు తహసిల్దార్‌గా పని చేసిన సమయంలో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన వాసుదేవరావు అప్పట్లో ఎన్నో సమస్యలు పరిష్కరించి అధికారి అంటే ఇలా ఉండాలి అనే అభిప్రాయాన్ని జనం నోట వెలువరించేలా చేశారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ, నిరుపేదలకు అండగా నిలిచిన తీరు ఆయనను ప్రజల తహసిల్దార్‌గా నిలిపింది. తనిఖీలు అంటే భయం కాదు న్యాయం కోసం ఆయుధం అనే ధోరణితో పనిచేసిన వాసుదేవరావు అధికారంలో ఉన్నప్పుడల్లా జనం సమస్యలపై నిఖార్సయిన శ్రద్ధ వహించారని మండల ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అలాంటి అధికారి మళ్లీ పామూరు తహశీల్దార్ రావడం అదృష్టం అంటూ పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పదవికి కట్టుబాటు కాదు, ప్రజల నమ్మకానికి అద్దం పడే విధంగా ఆయన విధి నిర్వహణ ఉండటం విశేషం. ప్రస్తుతం ఎన్జీపాడు డిప్యూటీ తహసిల్దార్‌గా ఉన్న రామచంద్రుని వాసుదేవరావు బదిలీపై పామూరుకు రావడంతో రెవిన్యూ సిబ్బందిలోనూ కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

## స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తనలేని కృషి చేస్తున్నదని అందుకు అనుగుణంగా స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా అన్నారు. ఆర్యవైశ్య విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు శ్రీ సాయి ఆర్యవైశ్య విద్యా సేవా సమితి 36వ మహాసభ జరిగింది. ఈ సభకు నంబూరు నాగభూషణరావు అధ్యక్ష వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి బీటెక్ వరకు చదివే విద్యార్థులకు 145 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు సంవత్సరమునకు సరిపడా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీ యమన్నారు. నోటు పుస్తకాలతో పాటు 22 మంది పేద మెరిట్ విద్యార్థులకు 33 వేల రూపాయల ఉపకార వేతనాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సెక్రెటరీ మానేపల్లి సుబ్బారావు,జాయింట్ సెక్రెటరీ బూర్లే అరుణకుమారి కోశాధికారి మానేపల్లి సాయి గణేష్ కుమార్ తో పాటు మానేపల్లి శైలజ కుమారి, పులికొండ దేవసేన ఆం డాళ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యదర్శి నివేదికను మానేపల్లి సుబ్బారావు సభలో తెలిపారు. కోశాధికారి మానేపల్లి సాయి గణేష్ కుమార్ జమ ఖర్చుల వివరాలను సభకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరా రాఘవరావు, చందలూరి రామ కోటేశ్వరరావు, పులికొండ అక్కేశ్వర ప్రసాద్,తమ్మన రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ క్షమాపణలు చెప్పాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: కమ్మ కులం పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఇరువురు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కమ్మ సామాజిక వర్గీయులు పలువురు అన్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలో ఒక సామజిక వర్గానికి చెందిన ఇరువురి మధ్య జరిగిన గొడవ లో అకారణంగా కమ్మ కులన్ని దూషించడం జరిగినది. గడిచిన 2రోజుల క్రితం ఇరువురు వ్యక్తులు చరవాణిలో కమ్మ కులాన్ని దుషిస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక నర్రవారిపాలెం లోనీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణమండపం లో పార్టీలకు అతీతంగా కమ్మ సామాజిక వర్గ సమావేశం ఆదివారం జరిగినది. ఈ సమావేశంలో ఆ ఇరువురు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసికొని కమ్మ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గం అంటే ఏ కులానికి, ఏ మతానికి వ్యతిరేకం కాదని అన్ని కులాలని సోదరభావం తో ఆదరిస్తారని అందరిని తల్లి లాగా కలుపుకొని పోతామని అన్నారు. ఈ సమావేశంలో జాగర్లమూడి యలమందరావు, పరిటాల రామచంద్రరావు, పరుచూరి శ్రీనివాసరావు, వడ్డవలి పూర్ణచంద్రరావు, కోనేటి అనిల్, దొప్పలపూడి దుర్గాప్రసాద్, దామ సురేంద్ర, కూరపాటి వంశీ పలువురు పాల్గొన్నారు.



## సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన గోగన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకలాపాలు వేగంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతం దిశగా చేపట్టిన చర్యలలో భాగంగా జనసేన పార్టీ నాయకుడు బావపురి దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు గోగన ఆదిశేషు ఆదివారం జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహి ంచామని ఆదిశేషు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు ప్రోత్సాహం కల్పించేందుకు ఈ కిట్లు పంపిణీ ముఖ్యమైన భాగమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఇది ఒక కీలకమైన అడుగుగా అభివర్ణిస్తూ, సభ్యత్వ ప్రాసెస్‌ను మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా ఆచార్య రంగా 30వ వర్ధంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ రైతాంగ ఉద్యమ నిర్మాత, పద్మ విభూషణ్ ఆచార్య రంగా 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద గల ఆచార్య రంగా కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షులు ఆచార్య రంగా కిసాన్ సంస్థ అధ్యక్షతన ఆచార్య రంగా వర్ధంతి సభ, ఆచార్య రంగా భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చుండూరి రంగారావు, అవనీంద్ర ప్రసాద్, జి.కోటేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, సిహెచ్ సింగయ్య, డిఎయు మాజీ ప్రభాకర రావు, ధూళిపాళ్ల వెంకటేశ్వర రావు, చింతపల్లి గోవిందయ్య, కాట్రగడ్డ వెంకట కృష్ణయ్య, జి.నాగార్జున రావు, పి.శేషారావు, రైతులు పాల్గొన్నారు.

## వివిఆర్ కృష్ణంరాజుపై కేసు నమోదు చేయాలి: డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన వివిఆర్ కృష్ణంరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకొని దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని మండలంలోని చందలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు తెలుగుదేశం పార్టీ పిట్టలవానిపాలెం మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర గంగా జలంతో నాటి ప్రధాని నరేంద్ర మోది చాలా పవిత్రంగా శంకు స్థాపన చేసిన దేవతల రాజధాని ప్రజల రాజధానిగా ఎంచబడుతున్న అమరావతి రాజధాని గురించి, రాజధాని మహిళల గురించి ప్రముఖ ఛానల్ డిబేట్ కార్యక్రమంలో వి వి ఆర్ కృష్ణంరాజు చేసిన అసభ్యకరమైన మాటలు (వేశ్యల రాజధాని అని) క్షమించరానివి. స్త్రీ జాతి ఆత్మగౌరవాన్ని, మొత్తం స్త్రీ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కృష్ణంరాజుని దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని,అదే విధంగా ఇలాంటి అసభ్యకరమైన విషయాలను పెంచి పోషిస్తున్న ప్రముఖ టీవీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని చందోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఆమెతోపాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు లక్కం రాజు వెంకటపతి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని మహిళలపై అసభ్యకరంగా మాట్లాడిన వారిని శిక్షించాలి

**పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు**



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు అమరావతిలో అధికంగా వున్న బీసీ, ఎస్సీలను అవమానించి నందుకు ప్రముఖ బౌద్ధ క్షేత్రంపై దాడి చేయించినందుకు జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అలాగే సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచస్థాయి విశ్వ విద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి-ప్రముఖ బౌద్ధ క్షేత్రం అమరావతి-శాతవాహనుల రాజధాని అమరావతి. బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం అమరావతి. నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరావతి. ఇంతటి పవిత్రమైన, ప్రముఖమైన అమరావతి పై సాక్షి చానల్లో జగన్ డైరక్షన్ లేకుండా నీచాతినీచమైన దుష్ప్రచారం దాడి చేయడం జరగదన్నారు .అమరావతిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగు బలహీనవర్గాలకు, ఆధ్యాత్మిక వాదులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .సాక్షి డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు మరియు కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేశారు. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద దాడి. ఆంధ్రుల కలల రాజధాని 'అమరా వతి'ని 'వేశ్యల రాజధాని' అని సాక్షి డిబేట్‌లో ఒక నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానించాడు. సాక్షిలో 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడి పడిన రాష్ట్ర రాజధాని విషయంలో ఇదే విధంగా విషం చిమ్ముతూనే ఉంటుంది. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలి-భవిష్యత్తులో ఇలాంటి నీచప్రచారాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గ తెలుగు మహిళలు కనిగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు కరణం అరుణ, దొరసాని, వాజీద బేగం, పార్వతి, నీరజ, నారాయణమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను సమతుల్యంగా వాడుకుంటేనే భూమి ఆరోగ్యం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పి.నాయుడుపాలెం, కె వి పాలెం, చీమకుర్తి గ్రామాలలో ప్రీ-ఖరీఫ్ పై రైతు అవగాహన కార్యక్రమాన్ని కె.వి.కె, దే నోడల్ ఆఫీసర్ టి.మానస ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ ఆఫీసర్ & దర్శి ,కెవికె హెడ్ డా.జి.రమేష్ ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా సాగు ఖర్చులను తగ్గించుకొనే దానిపై దృష్టి సాదించాలన్నారు. రైతులను సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించడంపై పోటీపడాలే తప్ప పంటలకు అధిక ఎరువుల వినియోగంలో కాదని గుర్తుచేశారు. సేంద్రియ ఎరువులకు బదులుగా ఎక్కువగా రసాయన ఎరువులు వినియోగిస్తూ భూసారాన్ని క్షీణింప చేస్తున్నారని తెలియజేశారు. కనుక భూమి ఆరోగ్యాన్ని కాపాడుకొనే భాధ్యత ప్రతి రైతుపై ఆధారపడి ఉంది. కనుకు ప్రతి ఒక్క రైతు ఖరీఫ్ సాగుకు ముందే భూసార పరీక్షాలను చేయించుకొని, భూసారపత్రాల ధారంగా ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.మానస, దే నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్‌కు రైతులు ఏవిధంగా శాస్త్రవేత్తల సలహాలతో సన్నద్ధమవ్వాలో, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి, వారికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి ఈకార్యక్రమం ద్వారా తెలియజేశారు. అదేవిధంగా భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధమం అవ్వాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీభాస్కర్ మాట్లాడుతూ ఈ పంట నమోదు, రైతులకు సబ్సిడీ పై అందజేసే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగా, జనుము, పిల్లిపెసర, వ్యవసాయ శాఖ రైతులకు అందజేసే వివిధ పథకాలను గురించి వివరించారు. బి.ధనలక్ష్మి మాట్లాడుతూ ..యే ఉద్యానవన పంటలకు వచ్చే సబ్సిడీ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, విఏఏ మరియు వివిధ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఆబిద్ అహ్మద్‌ను అభినందించిన ఎక్సైజ్ సూపర్నెంట్ ఖాజామొహిద్దీన్



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక ఎక్సైజ్ శాఖలో డ్రైవర్‌గా పనిచేస్తున్న యుద్దాన్ని కుమారుడు షేక్.అబిద్ అహమ్మద్ శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించడంతో జిల్లా ఎక్సైజ్ సూపర్నెంట్ షేక్. ఖాజామొహిద్దీన్ అభినందించారు. భవిష్యత్తులో కష్టపడి,ఇష్టపడి చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సూపర్నెంట్ తో పాటు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ వెంకట్, పొదిలి సి.ఐ అరుణకుమారి విద్యార్థికి అభినందలు తెలిపి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల తహశీల్దారుగా హుస్సేన్ నియామకం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:మండల తహశీల్దారుగా షేక్ మహమ్మద్ హుస్సేన్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీచేశారు. శనివారం జరిగిన తహశీల్దార్ల నియామకంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ విధులు నిర్వహిస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను రెగ్యులర్ తహశీల్దారుగా నియమిస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

# రైతు ఆత్మహత్యపై విచారణ జరిపిన చీరాల డిఎస్పీ, ఆర్డీవో



పంగులూరు, మేజర్ న్యూస్: వ్యవసాయం లో వచ్చిన అప్పులను భరించలేక ఆత్మహత్య చేసుకున్న కొలు రైతు తలపనేని శ్రీనాథ్ కుటుంబాన్ని చీరాల డిఎస్పి మహమ్మద్ మొయిన్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ఆదివారం విచారించారు. కొలు రైతు తలపనేని శ్రీనాథ్ అప్పుల బాధ భరించలేక గత నెల 24వ తేదీన పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. శ్రీనాథ్ స్వగ్రామమైన మండలంలోని జనకవరం గ్రామానికి ఆదివారం సాయంత్రం ఐదున్నర గంటలకు చేరుకున్న మహమ్మద్ మొయిన్, చంద్రశేఖర్ నాయుడు శ్రీనాథ్ కుటుంబ సభ్యులను కలిసి విచారించారు. శ్రీనాథ్ మృతికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి డి .సుబ్బారెడ్డి శ్రీనాథ్ అప్పుల గురించి ఆర్డిఓ ,డిఎస్పికి వివరించారు. శ్రీనాథ్ గత సంవత్సరం తొమ్మిదిన్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, అందులో రెండు ఎకరాల 10 సెంట్లు పొగాకు, రెండున్నర ఎకరాల్లో మిర్చి, నాలుగు ఎకరాల 80 సెంట్లు మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు తెలిపారు. పంటలు సరిగా పండక, దిగుబడి సరిగా రాక పోవటం వలన 18,68,437 రూపాయలు వరకు అప్పుల పాలు అయినట్లు తెలిపారు. ఇందులో ప్రైవేటు వ్యక్తుల దగ్గర తీసుకున్న అప్పు ఆరున్నర లక్షలు కాగా, బ్యాంకుల దగ్గర 12 లక్షల 18 వేల రూపాయలు అప్పు తీసుకున్నట్లు తెలిపారు. డి.ఎస్.పి మహమ్మద్ మొయిన్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉంటున్న ఇల్లు సొంత ఇల్లు కాకపోవటం వలన ఎక్కడైనా గ్రామం సమీపంలో ప్రభుత్వ భూమి ఉంటే మూడు సెంట్లు స్థలం ఇచ్చి, గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని తాసిల్దార్ సింగారావును ఆదేశించారు. ఇద్దరు చిన్న పిల్లలు కావటం వలన వారి చదువులకు, కుటుంబ అవసరాలకు ప్రభుత్వం నుంచి సహాయం వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపిస్తామని, వీలైనంత త్వరలో కుటుంబానికి సహాయం అంది విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు శ్రీనాథ్ తండ్రి హరిబాబు, భార్య వందన లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీ.సింగారావు, రేణింగవరం ఎస్సై వినోద్ బాబు, ఆర్ ఐ శ్వేత, వీఆర్వోలు చింపారావు, పావని, జనకవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకలాండ్ విద్యాసంస్థ క్యాంపస్ ప్రారంభోత్సవంలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: ఒకలాండ్ విద్యాసంస్థ నూతన క్యాంపస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. నరసరావుపేటలోని ప్రకాష్ నగర్‌లో ఒకలాండ్ వారి నూతన విద్యాసంస్థ క్యాంపస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం డాక్టర్ లక్ష్మీ సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సాయి నామ సంకీర్తనతో మారు మ్రోగిన " పల్లామల్లి"

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లామల్లి గ్రామంలో సాయిబాబా సత్సంగం 27వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయి నామ సంకీర్తనలతో పల్లామల్లి గ్రామం మారు మ్రోగింది. వార్షికోత్సవ వేడుకలలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ సాయిబాబా, శ్రీ బాబూజీ గార్ల చిత్రపటాలతో, సాయిబాబా నామం తో గ్రామోత్సవం కన్నులపండుగగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా చెన్నై, హైదరాబాద్, విజయవాడ తదితర పట్టణాలనుండి వచ్చిన గురుబంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ సాయిబాబా, శ్రీ బాబూజీ గార్ల అనుగ్రహ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భారీగా సాయిబాబా భక్తులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: నరసరావుపేటలో ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు కావూరి శ్రీనివాసరావు, కుమార్తె దేవిశ్రీ చౌదరి నూతన వస్త్ర బహుకరణ వేడుక కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ హాజరయ్యారు. చిన్నారిని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నరసరావుపేట, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న జరిగే జగన్ పర్యటనను జయప్రదం చేయండి

**మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

పొదిలి, మేజర్ న్యూస్: ఈనెల 11వ తేదీన పొదిలి లో జరుగు పొగాకు రైతులకు అండగా జగనన్న పోరుబోట కార్యక్రమను జయప్రదం చేయాలని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు కోరారు. ఆదివారం స్థానిక వివేకానంద కళాశాలలో మండల వైకాపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని దీంతో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అన్నదాతలకు అండగా నిలబడేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11న పొదిలి పొగాకు బోర్డును సందర్శించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు రైతు సంఘం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి, జి శ్రీనివాసులు,రాష్ట్ర వాలంటీర్స్ విభాగ కార్యదర్శి గోలమరి చెన్నారెడ్డి, ముల్లా సుకూర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# అన్నదాతకు అండగా ప్రభుత్వం

- పొగాకు రైతులను ఆదుకుంటాం
- పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సూరారెడ్డిపాలెంలో సబ్సిడి వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన మంత్రి స్వామి, మార్రిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్ : నూతన సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు సమయాన్ని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సురారెడ్డిపాలెంలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను 80శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోగో డ్రోన్‌ను, సబ్సిడీతో విత్తనాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎపి మారిటైమ్‌బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డా. శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రూ.100 కోట్లతో రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ.3.98కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందించడం జరుగుచున్నదన్నారు. 2014-19 టీడీపీ హయాంలో 50 శాతం సబ్సిడీతో రైతులకు ట్రాక్టర్లు, యంత్ర పరికరాలను, 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలను అందచేయడం జరిగిందన్నారు. 1994-2000 మధ్య కాలంలోనే నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో ఇజ్రాయెల్ టెక్నాలజీతో బిందు సేద్యాన్ని ప్రోత్సహించారన్నారు. రైతు బావుంటేనే దేశం బాగుంటుందన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. హామీల్లో భాగంగా పింఛన్‌ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదని, అలాగే ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, సర్పంచ్ శైలజ, మండల వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, రైతు లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జగన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- అమరావతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు
- రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచారంతో దాడి
- మహిళల శీల హననం చేసిన వారిని శిక్షించాలి
- అమరావతి బీసీ ఎస్సీలను అగౌరవ పరిచారు
- కుంభకోణాల నుంచి మళ్ళించేందుకే దిగజారుడు రాజకీయాలు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



చీరాల, మేజర్‌న్యూస్:జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో విధ్వంసాలు, కుంభ కోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించేందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని, తన అక్రమ మీడియాతో అమరావతిపై వ్యాఖ్యలతో మహిళ లను అవమానించారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచస్థాయి విశ్వ విద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరా వతి అని పేర్కొన్నారు. ప్రముఖ బౌద్ధ క్షేత్రం, శాతవాహనుల రాజధాని,బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం,నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరా వతి అన్నారు. ఇంతటి పవిత్రమైన, ప్రముఖమైన అమరావతిపై సాక్షిచానల్లో జగన్ డైరక్షన్ లేకుండా నీచాతినీచ మైన దుష్ప్రచారం దాడి చేయడం జరగద న్నారు. అమరావతిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగు బల హీన వర్గాలకు, ఆధ్యాత్మిక వాదులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు. ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానించాడన్నారు. సాక్షిలో 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడి పడిన రాష్ట్ర రాజధాని విషయంలో ఇదే విధంగా విషం చిమ్ముతూనే ఉంటుందన్నారు. సైకోకి, ఆపార్టీకి "11"సిట్లకే పరిమితమైనా, ఇంకా మార్పు రాలేదన్నారు.. ఇటువంటి నీచులు సమాజానికి ప్రమాదకరం అన్నారు. జగన్ రెడ్డి కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే అమరావతిపై ఈ దుర్మార్గపు దాడి చేయించారని,స్వార్ధ రాజకీయం కోసం ఇంత నీచానికి దిజారిన జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నీచప్రచారాలు జరగకుండా వుండాలంటే ప్రజలందరూ తగు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రతీ ఒక్కరి జీవితంలో యోగ దినచర్య కావాలి





- యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- సముద్ర తీరంలో యోగ సాధనలో జేసి గోపాలకృష్ణ, అధికారులు, ప్రజలు

కొత్తపట్నం, ఒంగోలు,మేజర్‌న్యూస్: భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం, ఆరోగ్య జీవన విధానం సొంతమవుతుందని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొత్తపట్నం మండలంలోని కొత్తపట్నం బీచ్ నందు యోగాంధ్ర - 2025లో భాగంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్స వాన్ని పురస్కరించుకొని వైజాగ్‌లో జరిగే యోగ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొననున్న నేపథ్యంలో యోగ దినోత్సవ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే గత నెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం పది లక్షల మందిని యోగాసనాల కార్యక్రమంలో భాగస్వాములు చేసే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగను భాగంగా చేసుకుని 45 నిమిషాల పాటు యోగాను రోజూ ఆచరించినట్లైతే జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చన్నారు. ప్రతి రోజూ యోగ సాధన వలన హెల్త్ ఇండికేటర్స్ కు పెంపొందిం పబడుతాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరిం చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకట నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, పశుసంవర్ధక శాఖ డిడి రవికుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, తహసీల్దార్ మధుసూదన్‌రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభం, నవగ్రహ ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం నందు ఆదివారం ఉదయం ధ్వజస్థంభం, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్ఛ రణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ఉగ్రకు స్వామివారి పూలమాల, పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్ర మం తదుపరి స్వామివార్లకు నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వెంట మండల టిడిపి అధ్య క్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, పలువురు స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# ఉపేంద్ర చౌదరి మృతి పార్టీకి తీరని లోటు

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర చౌదరి మరణం నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వైసీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతున్న ఉపేంద్ర చౌదరిని ఒంగోలులోని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీఏసీ సభ్యులు ఆదిమూలపు సురేష్ ఉపేంద్ర చౌదరి స్వగ్రామం అయిన కట్టవారిపాలెం చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుంచి మండలంతో పాటు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న సమయంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని మండల నాయకులు తెలిపారు అన్నారు. ఉపేంద్ర చౌదరి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన ఉపేంద్ర చౌదరి అంత్యక్రియలలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండపి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వర రావు, ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మా రెడ్డి వెంకటాద్రి రెడ్డి, జేసీయస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, నియోజకవర్గ ఇంటలెక్చువల్ అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు రావులపల్లి కోట రాజు, వేముల ప్రసాద్, ఎస్సీ సెల్ కన్వీనర్ చుక్కా కిరణ్ కుమార్, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు వేముల రమేష్, మండవ మాలకొండయ్య, దివి శ్రీనివాసరావు, మా జీ కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, హరి నారాయణ, కోటపాటి చంద్ర, మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆరు మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులు యూపీఎస్సీలో రాణించాలి: ఐఆర్ఎస్ అధికారి గోసు రమేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జై శ్రీకృష్ణ బీసీ సమితి సంస్థ తరఫున ఆదివారం ఒంగోలులో ఈ సంవత్సరం ఎస్ఎస్సిలో 500 ఆ పైబడిన యాదవ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. కనిగిరి శ్రీ సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధిపతి మరియు ఈ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణ యాదవ్ ఆర్థిక సహాయంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఐఆర్ఎస్ అధికారి గోసు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గోసు రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి డిగ్రీలతో సరిపెట్టుకోకుండా యూపీఎస్సీ పోటీ పరీక్షలకు పట్టు ప్రైస్ ఇప్పటినుండే తయారవ్వాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఏం సాధించాలని ఇప్పటినుండే కలలు కనాలని అన్నారు. కేవలం ఉద్యోగాలు మీదనే దృష్టి పెట్టకుండా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే వ్యాపారవేత్తలుగా కూడా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ రోహిణి ప్రసంగిస్తూ 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు మరో ఐదు సంవత్సరాలు పాటు విద్యపై తప్ప మరి ఏ విషయం పైన దృష్టి పెట్టవద్దన్నారు. అనుకున్నది సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో పేద కుటుంబంలో పుట్టిన నేను విద్యార్థులను విద్యారంగంలో ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని ఆర్థికంగా అండగా ఉన్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ ప్రసంగిస్తూ నేను చదువుకునే రోజుల్లో మా కనిగిరి మండలంలో ఇద్దరే డాక్టర్లు ఉండేవారని నేడు విద్యార్థులు బాగా చదువుకుంటూ అనేక రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు. డాక్టర్‌గా పాస్ అయిన తర్వాత ఒక ప్రైవేట్ హాస్పిటల్లో డాక్టర్‌గా ఉద్యోగంలో చేరాననియు ప్రస్తుతం సొంతంగా హాస్పిటల్ పెట్టి 30 మంది కుటుంబాలను పోషిస్తున్నానని అదేవిధంగా అందరూ ఏదో ఒక విధంగా సమాజానికి సాయం చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అడక స్వాములు రవికిరణ్ యాదవ్, డాక్టర్ పిచ్చయ్య యాదవ్, గురు ప్రసాద్, ఎలికా రంజిత్, బంకా చిరంజీవి, డాక్టర్ మాల్యాద్రి యాదవ్, నాగం వెంగయ్య, పెరుగు శ్రీధర్, మీసాల రమేశ్, మేకల నవీన్, నాని తదితరులు పాల్గొన్నారు.




# 12న బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వెబ్ కౌన్సెలింగ్‌కి హాజరు కానున్న ఇంజినీరింగ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ఒంగోలు బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 12 తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒంగోలు పట్టణంలోని గుంటూరు రోడ్‌లో గల ఏ1 ఫంక్షన్ హాల్లో ప్రత్యేక మాక్ వెబ్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రిలియంట్ సంస్థల అధినేత డాక్టర్ న్యామతుల్లా భాష ఆదివారం బ్రిలియంట్ సంస్థలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, దామాచర్ల సత్య, రిటైర్డ్ డి.జి.పి. కె.ఆర్.ఎం. కిషోర్ కుమార్, ప్రముఖ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజ్‌లు, డిగ్రీ కాలేజ్‌లు హోటల్ మేనేజ్మెంట్ కాలేజీలు, మొదలగు నుండి వైస్ ఛాన్సలర్స్, ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, ఛైర్మన్‌లు పాల్గొని స్టూడెంట్స్ కెరీర్ గైడెన్స్‌కి అవసరమైన అమూల్యమైన విషయాలపై అవగాహన కల్గిస్తారని తెలిపారు. దేశంలోనే పేరొన్న ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు తమ విద్యా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని, వాటి ద్వారా స్టూడెంట్స్‌కి కావాల్సిన సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. సదస్సుకు హాజరు అయ్యే స్టూడెంట్స్‌కి ఉచిత భోజనంతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జరుగుతున్న సదస్సులో మరొక ప్రత్యేకత ఏమిటంటే స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా వారు సబ్సిడీ కూడిన ఎడ్యుకేషన్ లోన్స్ మంజూరు చేయుటకు అవకాశం కల్పిస్తున్నారు. సదస్సులో దీనికి సంబంధించిన వివరాలు బ్యాంకు అధికారులు తెలియచేస్తారని న్యాయమత్ తెలిపారు. గత 21 సంవత్సరాలుగా ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నా మని, వేలాది మంది స్టూడెంట్స్ ఈ సదవకాశం వినియోగించుకొని ఉన్నత చదువులు చదువుతూ రాణిస్తున్నారని ఈ పేయిర్‌లో పాల్గొన్న విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ఇద్దరికి ల్యాప్ ట్యాప్ ఇవ్వబడును, ల్యాప్ టాప్ లక్కీ డిప్ కూపన్‌ల కోసం, ఉచిత బస్ పాస్, ఇతర వివరముల కోసం ఒంగోలు అంజయ్య రోడ్‌లోని బ్రిలియంట్ ఇన్స్టిట్యూట్ నందు సంప్రదించాలని తెలిపారు. ప్రవేశం ఉచితం అని తెలిపారు. ఈ విలేకరులు సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహూర, కోర్స్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆకీల్, ఈవెంట్ మేనేజర్ నాగార్జున పాల్గొన్నారు.






## రెండు మోటార్ సైకిల్ ఢీకొని ఇద్దరికి గాయాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్ స్కూటీ ఢీకొని ఇద్దరు గాయాలైన సంఘటన చింతలపాలెం ఎస్సీ కాలనీ రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చింతలపాలెం గ్రామంలో ఉల్లేరమ్మ తిరునాళ్ళు జరుగుతున్న సమయంలో అక్కడికి విచ్చేసిన చింతలపాలెం ఎస్సీ కాలనీకి చెందిన కె.లక్ష్మడు మోటార్ సైకిల్ పై వెళుతుండగా వద్దినేని వారి పాలెం గ్రామానికి చెందిన నూతలపాటి మాలకొండయ్య మోటార్ సైకిల్ ఢీకొనగా ఇద్దరికీ రక్తపు గాయాలు కావడంతో పోలీసు సంఘటన చేరుకొని గాయపడిన వీరిద్దరికీ ఒంగోలు రిమ్స్‌కి 108 ద్వారా తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## కృష్ణంరాజుపై పోలిస్ స్టేషన్లో పిర్యాదు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అమరావతి మహిళలను సాక్షి లైవ్ డిబేట్లో వేశ్యలన్న కృష్ణమరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మహిళలను అవమానిస్తే కూటమి ప్రభుత్వం ఊరుకోదని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు కర్లపాలెం తెలుగు మహిళా అధ్వర్యంలో కర్లపాలెం పోలిస్ స్టేషన్లో కర్లపాలెం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా నాయకులు పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అంగలకుదురు భవాని, మహిళ నాయకులు ముద్దునూరు సావిత్రి, సాగి ఝాన్సీ,పెనుమెత్స హరిమ్మ, ముద్దునూరు అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన బోలోరో, ఒకరి మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్ బోలోరో దికొట్టగా ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది మండలం,లోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన పోటు పెద్ద కోటేశ్వర రావు అను అతను తనమోటార్ సైకిల్ పై తన గ్రామానికి చెందిన పాపనబోయిన కోట య్యతో కలిసి తనకు గల గొర్రెలకు మేత తీసుకుని వచ్చుటకు ఉల్లగల్లు గ్రామం వైపు వెళ్లి తిరిగి కెల్లంపల్లి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో కెల్లంపల్లి గ్రామ పొలిమేర వద్దకు వచుసరికి తనకు ఎదురుగా వస్తున్న బొలెరో కోళ్ల వాహనం డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి మోటార్ సైకిల్‌ను గుద్దడంతో ప్రమాదంలో పోటు పెద్ద కోటేశ్వరరావుకు కుడికాలు మోకాలు కింద తెగిపో యి దూరంగా పడింది. తలకు బలమైన రక్త గాయాలు కాగా, అదేవి ధంగా పాపనబోయిన కోటయ్యకు స్వల్ప గాయాలు అయినట్లు అంతట వారిని 108అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం దర్శి ఆసుపత్రిలో చేర్చినట్లు అక్కడ నుండి మెరుగైన వైద్యం కొరకు పెద్ద కోటేశ్వరరావును ఒంగోలు రిమ్స్ కు ,అక్కడ నుండి గుంటూరు జి. జె. హెచ్ కు తరలిస్తుండగా మృతి చెందాడు. ముండ్లమూరు ఎస్. ఐ కమలకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 'మాగంటి గోపీనాథ్ అకాలమరణం బాధాకరం'

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హైదరాబాద్ జూబ్లీ హిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ అకాలమరణం బాధాకరమని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అన్నారు. ఆదివారం మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసిన పార్థసారథి ఆదివారం గోపీనాథ్ భౌతికాయనికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ చిరకాల మిత్రుడని ఎక్కడ కనిపించిన ఆప్యాయంగా మాట్లాడేవారని మంచివ్యక్తిని కోల్పోయినట్లు తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పార్థసారథి అన్నారు.

## కృష్ణంరాజు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: నరసం సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని నరసం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ అధ్యక్షతన జరిగిన రచయిత్రుల సమావేశంలో పాల్గొన్న రచయిత్రులు మాట్లాడుతూ ఆ వ్యాఖ్యానాల్లో సంస్కారం ఉందా? అతను అనలిస్ట్ ఎలావుతాడు?అమరావతిలో ఉన్నది దేవతలు అన్నమాట మీ కిష్టం లేకపోతే మామూలు స్త్రీలుగా గౌరవింపదగిన మహిళా శక్తిగా భావించాలి. వీళ్ళందరూ వేశ్యలు అనే హక్కు మీకెవరిచ్చారు? అమరావతిపై విషం కక్కే దానిలో భాగమే ఈ అనుచిత వ్యాఖ్యలు. ఈ వ్యాఖ్యలను నరసం నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తున్నది. ఈ రాష్ట్రంలో ఎక్కడ ఆయనకి వేశ్యలే కనపడలేదా ఒక్క అమరావతి లోనే కనపడ్డారా...! అయినా వేశ్యలు అనే మాటలు వాడి వారిని కూడా అవమానించాల్సిన అవసరం ఏంటి ?వేషాలు అని అవమానించాల్సిన అవసరంఏంటి?..




భూమి గురించి సర్వం త్యాగంచేసి ఐదు సంవత్సరాలు నరకాన్ని అనుభవించిన అమరావతి మహిళలు నిజంగా దేవతలే. వాళ్ళు పోరాట యోధులే. అటువంటి వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మహిళలకు క్షమాపణ చెప్పాలని నరసం హెచ్చరిస్తున్నది. మహిళా కమిషన్ దీన్ని సుమోటోగా తీసుకొని అతనిపై చర్యలు తీసుకోవాలని నరసం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా నరసం ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్య కుమారి, నరసం రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ తదితరులు పాల్గొన్నారు.